మొబైల్ ఫోన్ల అప్పగింత

రుద్రూర్/ వినాయక్‌నగర్, డిసెంబర్ 28 : పలువురు మొబైల్‌ఫోన్లు పోగొట్టుకొని ఫిర్యాదు చేయగా.. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు శనివారం అందజేశారు. రుద్రూర్ గ్రామానికి చెందిన పద్మ ధనుశ్, జేఎన్‌సీ కాలనీకి చెందిన కుర్లెం చిన్న కిష్టయ్యకు ఎస్సై సాయన్న మొబైల్ ఫోన్లను అందజేశారు. జిల్లాకేంద్రంలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో ఫోన్లు పోగొట్టుకున్న ఆరుగురు బాధితులకు ఎస్సై శ్రీకాంత్ ఫోన్లను అందజేశారు. పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

రుద్రూర్, డిసెంబర్ 28 : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. సుమారు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేశారు. పలువురికి కంటి ఆపరేషన్ నిమిత్తం బోధన్ లయన్స్ కంటి దవాఖానకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్యామ్ సుందర్ పహాడే, కేవీ మోహన్, ప్రవీణ్, హనుమాండ్లు, ప్రశాంత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్సై సందీప్

కోటగిరి, డిసెంబర్ 28 : మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో స్థానికులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 12 సీసీ కెమెరాలను కోటగిరి ఎస్సై సందీప్ శనివారం ప్రారంభించి మాట్లాడారు. నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు, ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శులు లక్ష్మణ్, దిలీప్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేల్పూర్ ఎస్సైకి సన్మానం

వేల్పూర్, డిసెంబర్ 28: వేల్పూర్ ఎస్సైగా బి.సంజీవ్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు జిన్న ప్రభాకర్, అధికారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పబ్బ నారాయణ, బాబూరావు, ఇస్తారి రమేశ్, సూరజ్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

బోధన్ రూరల్, డిసెంబర్ 28: బోధన్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌ను బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, పరిసరాలు పరిశీలించారు. ఎస్సై మశ్చేందర్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట బోధన్ రూరల్ సీఐ డి. విజయ్‌బాబు తదితరులు ఉన్నారు.

మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

డిచ్‌పల్లిలో నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట..

రుద్రూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట..

బోధన్ రూరల్/ ఎడపల్లి/ డిచ్‌పల్లి / రుద్రూర్/ కోటగిరి, డిసెంబర్ 28: మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని పలు మండలాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12,750 గ్రామపంచాయతీల్లో 60 వేల మంది వివిధ కేటగిరీలో తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనాల చట్టాలను అమలుచేయాలని కోరారు. ఐదు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని, పెండింగ్ జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు రెండు రోజులు సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. బోధన్, డిచ్‌పల్లి ఎంపీడీవో కార్యాలయాల ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఎడపల్లిలో ఎంపీవో శర్మకు వినతిపత్రం అందజేశారు. రుద్రూర్, కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 60 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఇతర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధం

- బాపూజీ వచనాలయ చైర్మన్ భక్తవత్సలం

ఖలీల్‌వాడి, డిసెంబర్ 28 : ఒక్క రూపాయి అవినీతి జరిగిందని నిరూపించినా దేనికైనా సిద్ధమని, తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని బాపూజీ వచనాలయ చైర్మన్ భక్తవత్సలం అన్నారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడమే తన కర్తవ్యమన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తికి సపర్యలు

మతిస్థిమితం లేని వ్యక్తికి సపర్యలు చేస్తున్న ఆబాది బీసీ కాలనీ వాసులు

పొతంగల్, డిసెంబర్ 28 : మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై నగ్నంగా తిరుగుతున్న ఓ వ్యక్తికి స్థానికులు శనివారం దుస్తులు వేసి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని హంగర్గా ఆబాది బీసీకాలనీలో మతిస్థిమితం లేని ఓ వ్యక్తి రెండు రోజులుగా రోడ్డుపై తిరుగుతున్నాడు. పూర్తిగా నగ్నంగా తిరగడంతో స్థానికులకు ఇబ్బందిగా మారింది. స్పందించిన స్థానిక యువకులు వారి పాత దుస్తులు తీసుకొచ్చి, ఆ వ్యక్తికి వేసి మానవత్వం చాటుకున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి, డిసెంబర్ 28 : బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో నిర్వహించే బీసీ విద్యార్థుల సమరశంఖారావం పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ శనివారం ఆవిష్కరించారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ. 4500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, సుధాకర్, ఆంజనేయులు, రవీందర్, శంకర్, దేవేందర్, చంద్రమోహన్, శ్రీలత, మురళి, బాలన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్

పురస్కారాన్ని అందజేస్తున్న తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు

మెజీషియన్ రంగనాథ్‌కు నేరెళ్ల స్మారక పురస్కారం

సుభాష్‌నగర్, డిసెంబర్ 28 : జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ మెజీషియన్ రంగనాథ్‌కు నేరెళ్ల వేణుమాధవ్ స్మారక పురస్కారాన్ని తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య సీతారాంనగర్ కాలనీలో శనివారం అందజేశారు. సమాఖ్య కార్యదర్శి బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణకు చెందిన నేరెళ్ల.. మిమిక్రీ కళను విశ్వవ్యాప్తం చేశారని, ఆయన శిష్యుడిగా మెజీషియన్ రంగనాథ్ జాతీయస్థాయిలో అనేక ఇంద్రజాల ప్రదర్శనలు ఇచ్చి ఇందూరు కీర్తిని ఇనుమడింపజేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆయాచితం నాగరాజుశర్మ, వీపీ చందన్‌రావు, రాజ్‌కుమార్ సుబేదార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని ఇంద్రాణి పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ అంశాలపై ప్రదర్శించిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజు, సిబ్బంది రాధిక, మమత, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.
– ఖలీల్‌వాడి, డిసెంబర్ 28

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నేషనల్ కాన్ఫరెన్స్‌ను హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఐఎంఏ కాన్ఫరెన్స్‌లో శనివారం నిర్వహించారు. జిల్లాకేంద్రానికి చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్‌కు ప్రెసిడెంట్ అప్రిషియేషన్ అవార్డును అందజేశారు.
– ఖలీల్‌వాడి, డిసెంబర్ 28

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికేందుకు తరలిరావాలి

- బీఆర్ఎస్ నాయకుల పిలుపు

ధర్పల్లి/ నవీపేట / రెంజల్, డిసెంబర్ 28 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చాలా రోజుల తర్వాత నేడు (ఆదివారం) జిల్లాకు రానున్న సందర్భంగా ఆమెకు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకుడు నల్ల హన్మంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు డిచ్‌పల్లిలోని కృష్ణప్రియ దాబా హోటల్ చౌరస్తా వద్దకు తరలిరావాలని, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్ సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత పర్యటనను విజయవంతం చేయాలని నవీపేట, రెంజల్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు వి.నర్సింగ్‌రావు, శేషుగారి భూమారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు పాల్గొని, ఆమెకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

రేపు ద్విచక్రవాహనాలకు వేలం

జక్రాన్‌పల్లి/ ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 28 : ఆర్మూర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలకు ఈ నెల 30న వేలం వేయనున్నట్లు సీఐ స్టీఫెన్‌సన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ పోలీసుల దాడిలో నాలుగు ద్విచక్రవాహనాలు పట్టుబడ్డాయని, ఆర్మూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. బైక్ విలువను బట్టి 25 శాతం డబ్బులు అడ్వాన్స్ కట్టాల్సి ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

దుప్పట్ల పంపిణీ

ఖలీల్‌వాడి, డిసెంబర్ 28 : నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా, వర్ని రోడ్డులోని హనుమాన్ మందిరాల వద్ద యాచకులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింబాద్రి ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు రవీందర్, రవీందర్, రాఘవేందర్, గంగదాస్, శివలింగం, రాజేందర్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

సిరికొండ/ ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 28 : సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఆర్మూర్ మండలంలోని మగ్గిడి జడ్పీహెచ్ఎస్‌ను పిఫ్రి కాంప్లెక్స్ హెచ్ఎం విశ్వనాథ్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. ఎస్సెస్సీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ఖలీల్‌వాడి/ ఇందల్వాయి/ నందిపేట్, డిసెంబర్ 28 : రతన్ టాటా జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు సుమారు 300 మంది రోగులకు శనివారం బ్రెడ్స్, పండ్లు పంపిణీ చేశారు. బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సాయిరాం, రవీందర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు. నందిపేట్‌లో ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవీందర్, మల్లేశ్, పవన్, మాధవ్, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

ఆలయ భూముల సర్వే

మానిక్‌బండార్ శివారులో సర్వే చేస్తున్న అధికారులు

మాక్లూర్, డిసెంబర్ 28: మండలంలోని మానిక్‌బండార్ గ్రామ శివారులో గ్రామ దేవతలకు సంబంధించిన భూములు కబ్జాకు గురయ్యాయని దేవాదాయ శాఖ అధికారులు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో దేవాదాయశాఖ, రెవెన్యూ అధికారులు కలిసి వెంచర్ పక్కన ఉన్న ఆలయ భూముల సర్వేను శనివారం నిర్వహించారు. ఆలయ భూములను హద్దులను త్వరలోనే గుర్తించి దేవాదాయ శాఖ అధికారులకు అందజేస్తామని గిర్దావత్ షఫీ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాయిసింగ్, సర్వేయర్ కిషన్ నాయక్, రెవెన్యూ సిబ్బంది ఆకుల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

మాక్లూర్, డిసెంబర్ 28: మండలంలోని బోర్గాం(కే) గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి సొంపు గంగాధర్ (56) శనివారం గుండెపోటుతో మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపా రు. జిల్లా కేంద్రంలోని 'యునైటెడ్ ఇం డియా ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగం చేస్తాడని తెలిపారు. శనివారం ఉదయం ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో దవాఖానకు తరలించే లోపు మృతిచెందాడన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 28: చేపూర్ మూలమలుపు వద్ద హైవేపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇస్సాపల్లికి చెందిన ఇట్టం శ్రీధర్, వన్నెల్‌దాస్ గంగారాంతో కలిసి బైక్‌పై ముప్కాల్ నుంచి ఆర్మూర్‌కు వస్తున్న సమయంలో చేపూర్ నుంచి బైక్‌పై ఎదురుగా వస్తు న్న రాజేశ్వర్ ఢీకొట్టాడు. దీంతో గంగారాం తల, చేతులకు తీవ్ర గాయాలు కాగా.. శ్రీధర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి ఎస్సై మహేశ్ చేరుకొని వివరాలను సేకరించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Shaik Rafeeq** S/o Shaik Raheeman, Age 36 Yrs, Occ:Business, R/o H.No.19-52/3/1, Nehru Nagar, Balkonda (V&M), Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF PROPERTY

Existing Tin Shed Roofed House bearing G.P.No.19-52/3/1/A, admeasuring total site area 30'-0" x 30'-6" = 915.00 Sq.feet or 101.66 Sq. Yards or 85.00 Sq.mts and Tin Sheet Roofed Shed Built-up area 526.12 Sq.feet, situated at BALKONDA village and Mandal, Dist. Nizamabad, Gram Panchayath: BALKONDA, Mandal Parishad: BALKONDA, District and Zilla Parishad Nizamabad, Registration District Nizamabad and Registration Sub-District: ARMOOR **Bounded as below: North:** Open Place of others, **South:**G.P.Road, **East:** Open Place of Akram Bee, **West:** Open Place of Alimuddin

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

CIVIL JUDGE JUNIOR DIVISION, BILOLI
Regular Civil Suit 41/2016

Chandrakalabai V/s. Vishwanathappa and others

To,

18/B Rajuappa Sangayaappa swami, age 45 Yrs, Occ Agri R/o. Yedpally Mandal Jukkal (Telangana)
18/C Satyanarayan Sangayappa Swami Mob. 8074916447 both R/o. marepalli, Mandal Kondappur Dist. Sangareddy.
18/D Nagmani Sangayaapa Swami R/o. Jagdevpur Tq. and Dist Sangareddy.
18/E Tarasangayappa Swami R/o. Marepalli Mandal Kondapur Dist. Sangareddy.
18/F Chitisangayappa Swami R/o. Marepalli Mandal Kondappur Dist. Sangareddy

AND

Lrs of defendant no.19 Akkawabai
19/A Madayappa Gangappa Swami, 19/B Rajeshwar Gangappa Swami
19/C Bhumappa Gangappa All R/o. Present Kotgir Tq.Bodhan Dist. Nizamabad
19/D Baswanti Gangadhar Bachappa R/o. Rakaspeth Bodhan Dist. Nizamabad Mobile 9912482620. 19/E Gangamani Chinbasappa Swami at Pr.Bichkunda Dist. Kamareddy Mob. 8096400755.19/F Girja Gangappa Swami R/o. Hanmagonda Warangala. Mobile 9492644914

Whereas the above Lrs of defendant no.18 and 19 in RCS 41/2016 in the Court of JT.Civil Judge Junior Division at Biloli Dist. Nanded (Maharashtra) you are hereby summoned to appear in the court of C.J.J.D., Biloli in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 04/02/2025 at 11.00 O.Clock to answer. Take notice that in default of your apperance on the day before mentioned the suit will be heard and determined in your absence. Given under my hand and the seal of the court this 24/12/2024.

Sd/- (Asst.Superintendent)
Civil Judge Jr.Division, Biloli

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఒకే వేదికపై కలుసుకున్న మూడు దశాబ్దాల శ్రీ విజయసాయి హైస్కూల్ విద్యార్థులు

శ్రీవిజయసాయి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు కామశాస్త్రిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, హైస్కూల్ యాజమాన్యం

బోధన్, డిసెంబర్ 28: బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో శనివారం 'మూడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం' ఘనంగా జరిగింది. హైస్కూల్ స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు 30 ఏండ్లుగా చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో సందడిచేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆట, పాటల మధ్య ఉత్సాహంగా గడిపారు. ఎన్నో ఏండ్ల కిందట తమతో కలిసి చదువుకున్న క్లాస్‌మేట్స్‌ను, స్కూల్‌మేట్స్‌ను కలుసుకుని ఆనందపడ్డారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుంటూ, చదువుకున్న రోజులనాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. 600లకు పైగా పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి తరలివచ్చారు. సమ్మేళనంలో 30 ఏండ్ల కిందట కలిసి చదువుకుని విడిపోయిన వారు కూడా ఉన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయసాయి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు ఆర్.కామశాస్త్రిని హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి దంపతులు ఘనంగా శాలువా, సన్మానపత్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా కామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు.. తల్లిదండ్రులు, గురువులను గౌరవించినప్పుడే వారు సన్మార్గంలో నడుస్తారని అన్నారు. విద్యను క్రమశిక్షణతో కష్టపడి నేర్చుకున్నప్పుడే భవిష్యత్తులో రాణించగలుగుతారని చెప్పారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయసాయి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తితో పాటు అల్యూమ్ని అసోసియేషన్ ప్రతినిధులు సాయిదీప్తి, సాయి అమిత్, మణికాంత్, ఆకాంక్ష, యాజమాన్యం ప్రతినిధులు ప్రసన్న, సువర్చల, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

పుస్తకావిష్కరణ..

విజయసాయి హైస్కూల్ పూర్వ విద్యార్థిని గంటి ఝాన్సీ రచించిన 'ది మెకానిక్స్ ఆఫ్ కాన్షియస్ లైఫ్' పుస్తకాన్ని పట్టణంలో నిర్వహించిన ఆ పాఠశాల 'మూడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం'లో హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి ఆవిష్కరించారు. ఇంగ్లిష్‌లో రాసిన ఈ పుస్తకంలో సుస్థిర ఆరోగ్యం, సంపద, ఆనందం, సాఫల్యత సొంతం చేసుకునే పద్ధతులను వివరించినట్లు రచయత ఝాన్సీ తెలిపారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

సమ్మేళనం .. ఓ మధుర జ్ఞాపకం

30 ఏండ్ల బ్యాచుల పూర్వ విద్యార్థులందరూ కలుసుకోవడం అపూర్వం.. 600 మందికి పైగా కలిసి సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ అపూర్వ ఘటనను ఎన్నటికీ మర్చిపోలేం.. ఎక్కడెక్కడో ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడినవారంతా ఒకే వేదికపైకి వచ్చారు.
- సాయిదీప్తి, అల్యూమ్ని అసోసియేషన్ ప్రతినిధి

ఎంపీడీవో ఆఫీసులో నాగుపాము కలకలం

రెంజల్, డిసెంబర్ 28: రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలోకి శనివారం ఓ నాగుపాము చొరబడింది. స్వీపర్ జ్యోతి గమనించి భయాందోళనలకు గురయ్యింది. ఏపీవో వెంకటరమణ అదే గ్రామానికి చెందిన పాములు పట్టే వ్యక్తికి ఫోన్ చేయడంతో ఆయన వచ్చి పామును పట్టుకున్నాడు. సుమారు రెండు గంటలపాటు పాము అక్కడే ఉన్నది.

ఇసుక కుప్పలు సీజ్

మోర్తాడ్‌లో సీజ్ చేసిన ఇసుక కుప్పలు

మోర్తాడ్, డిసెంబర్ 28: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 64 ఇసుక కుప్పలను మోర్తాడ్ తహసీల్దార్ సత్యనారాయణ ఆదేశాల మేరకు గిర్దావర్ రంజిత్, మైనింగ్ శాఖ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక కుప్పలకు 30వ తేదీన వేలం వేస్తామని తహసీల్దార్ శనివారం తెలిపారు. మోర్తాడ్‌లో ఇప్పటికే ఒకసారి ఇసుక కుప్పలను సీజ్ చేసి వేలం వేశారు. గాండ్లపేట్ నుంచి అక్రమంగా ఇసుకను తీసుకువచ్చి మోర్తాడ్‌లో డంప్ చేస్తున్నట్లు తెలుస్తున్నది.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఎడపల్లి, డిసెండర్ 28: మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన న్యాకపు నర్సయ్య ఇల్లు శనివారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఫైర్ ఇంజిన్‌కు సమాచారం అందించగా.. నిజామాబాద్ నుంచి వచ్చి మంటలను ఆర్పివేశారు. ఇంట్లో మంటలు అంటుకోవడంతో బీరువా, మంచాలు, దుస్తులు, వంట సామగ్రితోపాటు రూ.ఐదు వేల నగదు కాలి బూడిదయ్యాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గంజాయిని అరికట్టాలని వినతి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 28: గంజాయి విక్రయాలను అరికట్టాలని కోరుతూ సీపీఐ జిల్లా నాయకుడు ఆరేపల్లి సాయిలు ఆధ్వర్యంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఆర్మూర్ డివిజన్ వ్యాప్తంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. యువత గంజాయికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గంజాయిని విక్రయిస్తున్న వారిపై నిఘా పెంచి, తగిన చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

మోర్తాడ్, డిసెంబర్ 28: కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సూపర్‌వైజర్, ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ శనివారం పరిశీలించారు. గ్రామంలో మరో 300 దరఖాస్తుల సర్వే నిర్వహించాల్సిఉన్నదని ఆయన తెలిపారు. ఆయనవెంట సీసీ శ్రీనివాస్ ఉన్నారు.

పెర్కిట్‌లో చైన్ స్నాచింగ్

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 28: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో శనివారం నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలో నుంచి స్కూటీపై వచ్చిన ఇద్దరు దుండగులు గొలుసు తెంపుకొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

పౌష్టికాహారం అ